ఆపరేషన్ థియేటర్‌లో వసతుల లేమి

- జనరేటర్, ఈసీజీ మిషన్ల కొరతతో ఇబ్బంది
- తగ్గుతున్న ప్రసవాల సంఖ్య
- పట్టించుకోని వైద్యవిధాన పరిషత్ అధికారులు


రాయికల్ ఆస్పత్రి


ఆస్పత్రిలో పనిచేయని మిషన్లు

రాయికల్: రాయికల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గత ఏడాది అక్టోబర్‌లో వైద్యవిధాన పరిషత్‌లోకి మారినప్పటికీ ఆస్పత్రిలోని సమస్యలు తాండవం చేస్తున్నాయి. దీంతో ప్రసవాల సంఖ్య తగ్గుముఖం పడుతున్నాయి. రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని 32 గ్రామాల్లో నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు గాను పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వైద్య విధాన పరిషత్‌లోకి మార్చారు.

ఆపరేషన్ థియేటర్‌లో సమస్యలు..

ఆపరేషన్ థియేటర్‌లో జనరేటర్, ఈసీజీ మిషన్, పల్స్ ఆక్సీమీటర్, ఆటోక్లీనింగ్ మిషన్, సాంక్షన్ మిషన్, ఆక్సిజన్ సిలిండర్లు కొరతగా ఉండటంతో ప్రసవాల సంఖ్య తగ్గుముఖం పడుతున్నాయి. స్త్రీవైద్య నిపుణులుగా ఒడ్నాల రజిత, హరిత ఉన్నప్పటికీ ఆపరేషన్ థియేటర్‌లో సరైన వసతులు లేకపోవడంతో కరెంట్ ఉన్న సమయంలోనే ప్రసవాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో నవంబర్‌లో 16, డిసెంబర్‌లో 16, జనవరిలో 27 మాత్రమే ప్రసవాలు జరిగాయి.

సౌకర్యాలు కల్పించాలి



రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతున్నాయి. ఆస్పత్రిలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు మెరుగు పరిస్తేనే ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకం పెరిగి ప్రసవాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. – మ్యాకల అనురాధ, కౌన్సిలర్

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం



ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్‌లో నెలకొన్న సమస్యలపై ఇటీవల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. వసతులు మెరుగుపడితే ప్రసవాల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.
– రవి, సూపరింటెండెంట్

‘కవితను ఓడిస్తే ఏం అభివృద్ధి జరిగింది’


మైతాపూర్‌లో వార్డు సందర్శనలో ఎమ్మెల్యే సంజయ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్: ఎమ్మెల్సీ కవితను ఎంపీ ఎన్నికల్లో కలిసికట్టుగా ఓడిస్తే గెలిచిన నాయకులు జగిత్యాల జిల్లాను ఏం అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని మైతాపూర్, చెర్లకొండాపూర్ గ్రామాల్లో ‘మీరు నేను’ కార్యక్రమంలో భాగంగా కాలినడకన వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించారు. మైతాపూర్, మూటపల్లి, ఒడ్డెరకాలనీలో రూ.10లక్షలతో సీసీరోడ్లకు భూమిపూజ చేశారు. అయోధ్య, ఉప్పుమడుగు గ్రామాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అల్లీపూర్ గ్రామానికి చెందిన అత్తినేని సునీతకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌వోసీని అందజేశారు. అనంతరం మైతాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మైతాపూర్‌లో 438 ఆడబిడ్డలకు ఎంపీ అరవింద్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేశారో చెబితే ‘నేను మీ ముందుకు రానని, మిమ్మల్ని ఓట్లు అడుగనని’ అన్నారు. కార్యక్రమంలో లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, సర్పంచులు అజారోద్దీన్, బెక్కం తిరుపతి, జీవన్‌రెడ్డి, ముత్తయ్య, రాజయ్యలక్ష్మి, వెంకమ్మ, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, సింగిల్ విండో చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, కోఆప్షన్ సభ్యులు మొఖీద్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేయాలి


వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

కొడిమ్యాల: ఐకేపీ ఉద్యోగుల మాదిరిగా ఉపాధి పథకంలోని ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేయాలని ఉపాధిహామీ ఉద్యోగ జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని నాచుపల్లి బృందావన్ రిసార్ట్‌లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు తిరుపతిరావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగా లక్ష్మణ్, ఈసీల ప్రెసిడెంట్ మనోజు అనిల్, సతీశ్, రమాపతి, భువన్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో ఎమ్మెల్యేల పూజలు


ఎమ్మెల్యేలకు శాలువాతో సత్కారం

కొండగట్టు: కొండగట్టు శ్రీఆంజనేయ స్వామివారిని మంగళవారం చొప్పదండి, కోరుట్ల ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. అర్చకులు వారి గోత్రనామాలపై పూజలు నిర్వహించి ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందించి, శాలువాలతో సత్కరించారు.

భూసమస్యల పరిష్కారానికి హెల్ప్‌డెస్క్


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉద్యోగులు

జగిత్యాలరూరల్: భూ సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు జగిత్యాల రూరల్ తహసీల్దార్ నవీన్ తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ మండలంలోని రెవెన్యూ గ్రామాల పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ఆన్‌లైన్‌లో అర్జీలు దాఖలు చేసేందుకు హెల్ప్‌డెస్క్ (ధరణి సహాయ కేంద్రం) ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సచిన్

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లో చైతన్య స్కూల్‌కు చెందిన విద్యార్థులు నేషనల్ లెవల్‌లో అత్యంత ప్రతిభ కనబరిచారు. నేషనల్ లెవల్‌లో జరిగిన ఐఐటీ, జేఈఈ, నీట్ అర్హత సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సచిన్ అభినందించారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

కథలాపూర్: మండలకేంద్రంలో మండల రైతు సంఘం భవనం కోసం నిధులు మంజూరు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు వినతిపత్రం ఇచ్చినట్లు రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ నుంచి భూషణరావుపేట మీదుగా వేములవాడ వెళ్లే రోడ్డును మరమ్మతు చేయించాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦కంటివెలుగు ప్రారంభం

కోరుట్ల: పట్టణంలోని 31వ వార్డులో గల వాసవి కల్యాణ భవనంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ పెండెం గణేశ్ ప్రారంభించారు. మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ రాధారాణి పాల్గొన్నారు.

✦యాదాద్రి తరహాలో కొండగట్టు అభివృద్ధి

జగిత్యాల: యాదాద్రితరహాలో కొండగట్టు అభివృద్ధి చేపట్టేందుకు సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు మంజూరు చేశారని బీర్‌పూర్ లక్ష్మీనృసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్, సీనియర్ బీఆర్‌ఎస్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు అన్నారు. జగిత్యాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

✦అప్రమత్తంగా ఉండాలి

ఇబ్రహీంపట్నం: అసంక్రమిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి రాజేందర్ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని వేములకుర్తిలో వివిధ రకాల వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

✦శివరాత్రి ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం

పెగడపల్లి: మండల కేంద్రం పెగడపల్లి శ్రీస్వయంభూ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో 16 నుంచి 19 వరకు జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి ఈశ్వర్‌ను కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి ఆహ్వానించారు. ఆలయ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ జమునస్వామి, ఉపసర్పంచ్ సాగర్‌రావు, కమిటీ సభ్యులు వెంకటేశం, పార్థసారథి, కరుణాకర్‌రావు, ప్రవీన్‌రావు, ప్రశాంత్, రాజేశం, వెంకట్‌రెడ్డి, మల్లేశం, రామచంద్రం ఉన్నారు.

✦కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలి

సారంగాపూర్: వ్యవసాయ పంపుసెట్లకు రైతులు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని మంగళవారం సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో విద్యుత్‌శాఖ (ఎన్‌పీడీసీఎల్) అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. విద్యుత్ శాఖ ఏడీఈ హరీశ్, సారంగాపూర్, బీర్‌పూర్ ఏఈలు సతీశ్, శ్రీనివాస్ ఉన్నారు.

✦మహిళా సంఘాలతో సమావేశం

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో మహిళా సంఘాల సభ్యులతో ఎంపీపీ జాజాల భీమేశ్వరి సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఇంకుడుగుంతలు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఎంపీడీవో ప్రభు, ఏపీఎం శంకర్ పాల్గొన్నారు.

✦పోస్టర్ ఆవిష్కరణ

ధర్మపురి: జగిత్యాలలో 22న నిర్వహించనున్న మాలల జిల్లాస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మాలల మండల అధ్యక్షుడు అనంతుల లక్ష్మన్ కోరారు. హలో మాల చలో జగిత్యాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధర్మపురిలోని ఫంక్షన్‌హాలులో రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు పోస్టర్లు విడుదల చేశారు.

✦సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం

గొల్లపల్లి: మండలంలో గురుకుల పాఠశాలల ఏర్పాటుతో పాటు అప్‌గ్రేడ్ చేయడం, రూ.17కోట్లతో నూతన భవనాలకు 7 ఎకరాల స్థలం కేటాయించడంతో మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపీ వెంకటేశ్ నేత చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొల్లం రమేశ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ బోనాల జాతర


బోనాలతో భక్తులు

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామంలో రేణుకా ఎల్లమ్మ బోనాల జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా వెళ్లి రేణుకా ఎల్లమ్మకు నైవేద్యంగా సమర్పించారు.

క్లుప్తంగా

ఘనంగా బోగబండార్


ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజన మహిళలు

పెగడపల్లి: మండలంలోని రాజారాంపల్లి తండాలో మంగళవారం గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలు చేస్తూ సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూజలు చేశారు. సర్పంచ్ సత్యమ్మ, ఉప సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, గిరిజన నాయకులు శేఖర్ నాయక్, రుబుల నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, తిరుపతి, అంజి, సంతోష్, అజయ్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌కు సన్మానం


సన్మానిస్తున్న అధ్యాపక బృందం

జగిత్యాల: పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జ్యోతిలక్ష్మి శాతావాహన యూనివర్సిటీ పరిధిలో మొట్టమొదటి మహిళా అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందింది. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ సుల్తానా, సత్యప్రకాశ్, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శంకరయ్య, కిరణ్మయి, పదాల తిరుపతి, హర్‌జ్యోత్‌కౌర్, స్వరూపరాణి, రజనీ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందిస్తున్న షోరూం నిర్వాహకులు

మెట్‌పల్లి/జగిత్యాలరూరల్: జగిత్యాలరూరల్ మండలంలోని నర్సింగపూర్‌కు చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి, అతని ఇద్దరి కూతుళ్లతో కలిసి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అతడి కుటుంబానికి మంగళవారం మెట్‌పల్లికి చెందిన మహీంద్రా ట్రాక్టర్ షోరూం నిర్వాహకులు రూ.25వేలు అందజేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డితో పాటు సురకంటి జైపాల్‌రెడ్డి, పుదుకారం నర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు ధర్మపురి

రాయికల్: కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి కోరారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నాయకులు మామిడాల నరేందర్, అందె శంకర్, దాసరి రవి, పట్టణ ఇన్‌చార్జి భూమి రమణ, నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, నాయకులు సంజీవ్, కుంబోజి రవి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి జాతర


పూజల్లో పాల్గొన్న భక్తులు

మేడిపెల్లి: బీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో మల్లికార్జునస్వామి జాతర మంగళవారం నిర్వహించారు. ఆలయంలో ఒగ్గు కళాకారులు పట్నం ముగ్గు వేశారు. ఉత్సవాల్లో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

రాయికల్: పట్టణంలోని దివ్యాంగుడైన మోతె రాజు అనే నిరుపేదకు మంగళవారం ప్రియ డిస్ట్రిబ్యూటర్ బొమ్మకంటి నాగరాజు–గౌతమి దంపతులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యకర్తలు కడకుంట్ల జగదీశ్వర్, రసూల్, సాయికుమార్, నాగరాజు, ప్రవీణ్, వెంకటేశ్, దిలీప్ పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ జాతర


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

కోరుట్లరూరల్: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక్య పూజలు నిర్వహించారు. గౌడన్నలు తాటి చెట్టెక్కి కల్లు దించి అమ్మవారికి సమర్పించారు. భక్తులకు అన్న దానం చేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు చంద్ర శేఖర్‌గౌడ్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, సర్పంచ్ పిడుగు రాధ, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు డా.కల్వకుంట్ల సంజయ్, టీపీసీసీ నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పుల్వామా వీర సైనికులకు నివాళి


కోరుట్ల: నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు


రాయికల్: విజడమ్ పాఠశాలలో..


మల్లాపూర్: సాతారంలో కొవ్వొత్తుల నివాళి


పెగడపల్లి: ఆరవెల్లిలో నివాళి అర్పిస్తున్న యువత


మెట్‌పల్లి: నివాళి అర్పిస్తున్న నాయకులు

రాయికల్/కోరుట్ల/కోరుట్లరూరల్/ఇబ్రహీంపట్నం మల్లాపూర్/పెగడపల్లి: కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 2019లో జరిగిన పుల్వామా దాడిలో అమరులైన సైనికులకు జిల్లావ్యాప్తంగా నివాళి అర్పించారు. పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన వీర జవానుల సేవలు మరువలేనివని కొనియాడారు. గ్రామాల్లో అమర జవాన్ల చిత్రపటాలకు యువకులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న డా.సంజయ్

కోరుట్ల: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్ మంగళవారం 50 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రూ.1,85,000 విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, రూ.38లక్షల విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్ పాల్గొన్నారు.

‘బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి’


మాట్లాడుతున్న జెడ్పీ మాజీచైర్‌పర్సన్ తుల ఉమ

కథలాపూర్/మేడిపెల్లి: రైతులకు, నిరుద్యోగుల సంక్షేమానికి హామీలిచ్చి విస్మరించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని బీజేపీ నాయకురాలు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ కోరారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, మేడిపెల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కథలాపూర్, మేడిపెల్లి, బీమారం మండలాల రైతులకు మేలు చేకూర్చే కలిగోట సూరమ్మ ప్రాజెక్టు నిధుల విషయంలో ఈ ప్రాంత బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా బాధ్యులు చంద్రశేఖర్, ఎర్రం మహేశ్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, కథలాపూర్, మేడిపెల్లి మండలాల బీజేపీ అధ్యక్షులు కంటె సత్యనారాయణ, ముంజ శ్రీనివాస్‌గౌడ్, క్యాతం దశరథంరెడ్డి, కరండ్ల మధుకర్, గట్ల అంజయ్య, మాదిరెడ్డి బాపురెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా మాతృ పూజోత్సవం


పాదపూజ చేస్తున్న విద్యార్థులు

జగిత్యాలటౌన్: పట్టణంలోని గోల్డెన్ విజన్ పాఠశాలలో మంగళవారం మాతృ పూజోత్సవం నిర్వహించారు. పిల్లలు తమ మాతృమూర్తులకు పాదపూజ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, విద్యార్థుల మాతృమూర్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతృమూర్తులకు పాదపూజ

రాయికల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు తమ మాతృమూర్తులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు పాల్గొన్నారు.

‘కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలి’


నియామక పత్రం అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని పీసీసీ డెలిగేట్ సభ్యుడు ఎలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గొర్రెపల్లి, వేంపల్లి, వెంకట్రావ్‌పేట, రేగుంట గ్రామశాఖ అధ్యక్షులను ఎంపిక చేసి నియామక పత్రం అందించారు. ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకేటి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మిట్టపెల్లి జలపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మలయ్య, ఆనంద్‌గౌడ్, మల్లయ్య, అమృత్ రాజ్, శేఖర్, నాగరాజుగౌడ్, రాజు పాల్గొన్నారు.

కమిటీలను ఏకపక్షంగా ప్రకటించొద్దు..

మండలంలో గ్రామ కమిటీలను ఏకపక్షంగా నియమించొద్దని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ముత్యంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కమిటీలను తక్షణమే రద్దు చేసి సీనియర్ నాయకులందరినీ కలుపుకొని కొత్త కమిటీలను ప్రకటించాలన్నారు. ఈ వ్యవహారాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్‌లతో పాటు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.